దసరా వేడుకలకు సర్వం సిద్ధం

- కిటకిటలాడిన వస్త్ర, బంగారు, కిరాణ దుకాణాలు
- శమిపూజకు భారీ ఏర్పాట్లు
- 11 రోజులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు



బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

ఆత్మకూర్: దసర వచ్చిందయ్యా.. సరద తెచ్చిందయ్యా.. జయహో దుర్గాభవాని.. 11 రోజుల పాటు శ్రీదేవి శరన్నావరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకొని దసరా వేడుకలకు జిల్లావ్యాప్తంగా సిద్ధమవుతున్నారు. బుధవారం జిల్లాలోని కిరాణం, బంగారు, బట్టలు, స్వీట్లు, పూలు, గుమ్మడికాయలు ఇలా అన్నిదుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడాయి. గురువారం జరిగే విజయదశమికి సంబంధించి కొనుగోళ్లు నిర్వహించారు. అలాగే ఆత్మ కూర్ మున్సిపాటిటీ, పరమేశ్వరస్వామి జాతర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జాతర మైదానంలో జ మ్మిపూజకు భారీఏర్పాట్లను చేపడుతున్నారు, దహనంకోసం రావాణుసుడి బొమ్మను ఏర్పాటు చేశారు.



ఆత్మకూర్‌లోని మార్కెట్లో గుమ్మడికాయలు కొనుగోలు చేస్తున్న మహిళ



ఆత్మకూర్‌లో కిరాణవస్తువులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు



ఆత్మకూర్ జాతర మైదానంలో శమి పూజకు ఏర్పాట్లు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

వేడుకలకు సిద్ధం..

విజయదశమి వేడులకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లను చేపడుతున్నారు. ఆయా స్థానిక జాతరమైదానంలోని జమ్మిచెట్టుకట్టకు రంగులను వేయించారు. గురువారం సాయంత్రం 5గంటల నుంచి ఇక్కడికి వచ్చే భక్తులు, స్థానికుల సౌకర్యాలను సమకూర్చేందుకు ముమ్మరంగా ఏర్పాట్లను చేస్తున్నారు. సమావేశమైన నిర్వాహకులు ఏర్పాట్లను సమీక్షించారు.

క్లుప్తంగా

ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి



ఖిల్లాఘనపురం: దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖఃసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెంకటాంపల్లి, ఖిల్లాఘనపురం, పర్వతాపురం, మామిడిమాడ తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత దగ్గర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ఆయనవెంట పీఏసీఎస్ చైర్మన్ మురళీధర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ క్యామరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, మాజీఎంపీపీ వెంకటయ్య, వెంకటేశ్వర్‌రావు, ఆగారం ప్రకాష్, రాములు, పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం మంజూరు

వనపర్తి విద్యావిభాగం: జిల్లా విద్యాపర్తిగా వెలుగొందుతున్న నేపథ్యంలో కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడంతో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆది నుంచి విద్యాప్రతిగా పేరుందిన వనపర్తి నేడు జాతీయస్థాయిలోనూ గుర్తింపు పొందనుందన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు స్పందించిన కేంద్రం జిల్లా కేంద్రానికి కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేస్తూ నేడు క్యాబినెట్ ఆమోదం తెలపడం గర్వించదగిన విషయమని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. మంజూరికి సహకరించిన ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహాకు, జిల్లా మంత్రి వాకిటి శ్రీహరికి, జూపల్లి కృష్ణారావుకు, ఎంపీ మల్లురవికి, కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సమాజంలో మార్పు ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం

కొత్తకోట: దేశంలో శతాబ్దం పూర్తి చేసుకుంటున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) తన శతాబ్ది మహోత్సవాల సందర్భంలో విస్తృత కార్యాచరణను ప్రారంభించినట్లు మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం సంఘ కార్యకర్తలతో కలిసి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 80 వేల శాఖలను నిర్వహిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ రాబోయే రోజుల్లో వాటిని లక్ష శాఖలకు పెంచడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. సమాజ నిర్మాణంలో సానుకూల మార్పులను తీసుకురావడమే ఆర్‌ఎస్‌ఎస్ అసలు ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు భీమరాజు, భరత్ భూషణ్, భీమ రవి, రామకృష్ణ, హిందూ వాహిని కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైద్య శిబిరాలు

వీపనగండ్ల: స్వస్థనారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో బుధవారం పీహెచ్‌సీలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రావణి, రాజశేఖర్, వైద్య సిబ్బంది విజయ్‌కుమారి, సునిత, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ విజేతలను అభినందించిన కలెక్టర్



ఫుట్‌బాల్ విజేత జట్టుతో కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి: మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ విన్నర్‌గా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకున్న జిల్లా జట్టును కలెక్టర్ ఆదర్శ్ సురభి క్రీడాకారులను జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ వారిని అభినందించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో సుధీర్ కుమార్‌రెడ్డి, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, వెంకట్ ప్రధాన కార్యదర్శి నందిమల్ల తిరుపతి, కోశాధికారి అఫ్సర్, కోచ్ రాజేందర్ తదితరులు ఉన్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీల రిజర్వేషన్లు

కొత్తకోట రూరల్: కొత్తకోట మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అమడబాకుల బీసీ(జనరల్), అప్పరాల జనరల్, కానాయపల్లి ఎస్సీ (మహిళ), కనిమెట్ట ఎస్సీ(జనరల్), మిరాసిపల్లి ఎస్టీ(జనరల్), నాటవెల్లి జనరల్ (మహిళ), నిర్వేన్ బీసీ(జనరల్), పాలెం బీసీ (జనరల్), పామాపూర్ జనరల్, రాయిణిపేట జనరల్(మహిళ), సంకిరెడ్డిపల్లి బీసీ(మహిళ), వడ్డెవాట బీసీ (మహిళ)లో పాటు జెడ్పీటీసీ బీసీ (మహిళ) స్థానాలను ఖరారు చేశారు.

సర్పంచ్‌ల స్థానాలు..

అమడబాకుల జనరల్ (మహిళ), అప్పరాల జనరల్, బూత్పూర్ బీసీ (జనరల్), చర్లపల్లి బీసీ(మహిళ), కానాయపల్లి ఎస్సీ (మహిళ), కనిమెట్ట బీసీ(జనరల్), మిరాసిపల్లి జనరల్ (మహిళ), ముమ్మళ్లపల్లి బీసీ (మహిళ), నాచారంపేట ఎస్టీ (జనరల్), నాటవెల్లి ఎస్సీ (మహిళ), నాటవెల్లిపెద్దతాండ ఎస్టీ(జనరల్), నిర్వేన్ జనరల్(మహిళ), పాలెం ఎస్సీ(జనరల్), పామాపూర్ బీసీ(జనరల్), రామకృష్ణాపూర్ ఎస్సీ (జనరల్), రామనంతాపూర్ జనరల్, రాయిణిపేట ఎస్టీ(మహిళ), సంకిరెడ్డిపల్లి బీసీ(మహిళ), సత్యహళ్లి బీసీ(మహిళ), వడ్డెవాట బీసీ (జనరల్), విలియంకొండ జనరల్, ఈదులబాయితాండ ఎస్టీ(మహిళ), పాతజంగమాయపల్లి జనరల్, వడ్డెవాటతాండ ఎస్టీ (జనరల్) స్థానాలు ఖరారయ్యాయి.

పెద్దమందడి మండలంలో 11 ఎంపీటీసీల రిజర్వేషన్స్..

వెల్టూర్ జనరల్, మద్దిగట్ల జనరల్(మహిళ), గట్లఖానాపూర్ ఎస్టీ(జనరల్), దొడగుంటపల్లి ఎస్సీ(జనరల్), చిన్నమందడి ఎస్సీ(మహిళ), పెద్దమందడి-1 జనరల్, పెద్దమందడి-2 బీసీ(జనరల్), మణిగిళ్ల బీసీ(మహిళ), జగత్‌పల్లి బీసీ(మహిళ), పామిరెడ్డిపల్లి బీసీ(జనరల్), బలిజపల్లి బీసీ(జనరల్)తో పాటు జెడ్పీటీసీ బీసీ (మహిళ) స్థానాలు ఖరారయ్యాయి.



కొత్తకోట: ముమ్మళ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం

సర్పంచ్ స్థానాలు..

అల్వాల జనరల్, అమ్మపల్లి జనరల్ (మహిళ), అనకాయిపల్లితాండ ఎస్టీ(జనరల్), బలిజపల్లి ఎస్సీ (మహిళ), బుగ్గపల్లితాండ జనరల్, చీకురుచెట్టుతాండ ఎస్టీ(మహిళ), చిలకటోనిపల్లి జనరల్, చిన్నమందడి ఎస్సీ(జనరల్), దొడగుంటపల్లి ఎస్సీ(జనరల్), గట్లఖానాపూర్ బీసీ(మహిళ), జంగమాయపల్లి బీసీ (మహిళ), మద్దిగట్ల బీసీ (జనరల్), మంగంపల్లి ఎస్టీ(జనరల్), మణిగిళ్ల బీసీ(జనరల్), మోజర్ల బీసీ(జనరల్), ముందరితాండ ఎస్టీ(మహిళ), పామిరెడ్డిపల్లి బీసీ(మహిళ), పెద్దమందడి జనరల్(మహిళ), స్కూల్ తాండ ఎస్టీ(జనరల్), వీరాయిపల్లి జనరల్, వెల్టూర్ బీసీ(మహిళ), నాగులకుంటతాండ ఎస్టీ(మహిళ)

ఒకే గ్రామంలో ఇద్దరికి మెడికల్ సీట్లు



మణితేజను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

మదనాపురం: మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు మెడికల్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించి ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. మనితేజ, హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో సీటు సాధించారు. కిషోర్ కుమార్(డ్యాని), నిర్మల్ ప్రభుత్వ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఈ విజయంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. మనితేజను బుధవారం ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తన స్వగృహంలో శాలువాతో సన్మానించారు.



కిషోర్‌కుమార్

గ్రామస్తుల అభినందన



గోపాల్‌పేట: మండలకేంద్రంలో వారంరోజులుగా నిర్వహించిన జీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో అత్యంత ప్రతిభ కనబర్చి ఎర్రగట్టుతాండ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో గెలిచిన ఎర్రగట్టుతాండ జట్టుకు మాజీసర్పంచ్ బాల్‌రాజు ఫైనల్‌లో గెలిచిన జట్టుకు బుధవారం రూ.20వేల నగదు, కప్పు అందించి అభినందించారు. రెండో బహుమతిగా రూ.10వేలు అందజేశారు.

'నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యం'

కొత్తకోట: అట్టడుగు నిరుపేదలను ఆదుకోవడమే తమ లక్ష్యంగా పెట్టుకున్నట్లు మండల ట్రాన్స్‌జెండర్ల మండల అధ్యక్షురాలు రేవతినాయక్ అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో దసరా పండుగ పురస్కరించుకొని బుధవారం నిరుపేదలకు రెండునెలలకు సరిపడే నిత్యవసరాల సరుకులు అందజేసి వారి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్లు లావణ్య, జనని, స్వాతి పాల్గొన్నారు.

ఎక్సైజ్ ఎస్‌ఐగా ఎంపికైన ఉద్యోగికి సన్మానం



అరవింద్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న తహసీల్దార్

వీపనగండ్ల: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అరవింద్‌కుమార్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఉద్యోగాల్లో ఎక్సైజ్ ఎస్‌ఐగా ఉద్యోగం పొందడంపై బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో సన్మానించారు. కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పట్టుదలతో చదివి పై స్థాయి ఉద్యోగాన్ని సంపాదించడం ఎంతో సంతోషకరం అని తహసీల్దార్ వరలక్ష్మి, డిప్యూటి తహసీల్దార్ శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా అతడిని సహ ఉద్యోగులతో కలిసి ఘనంగా సన్మానించారు.

వేధించిన వ్యక్తిపై కేసునమోదు

గోపాల్‌పేట: పెళ్లయిన మహిళను వెంటపడి వేధింపులకు గురిచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రేవల్లి ఎస్సై రజిత తెలిపారు. ఆమె తెలిపిన వివరాల మేరకు.. రేవల్లికి చెందిన మహ్మద్‌షఫీ భార్య ఫాతిమాను అదే గ్రామానికి చెందిన సయ్యద్ అఫ్రోజ్ గత కొంత కాలంగా సెల్‌ఫోన్‌లో మెసేజ్‌లు పెడుతూ వెంట పడుతూ వేధింపులకు గురిచేశాడు. ఈ విషయంపై ఫాతిమా బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

గ్రూప్-1 విజేతకు సన్మానం..

పాన్‌గల్: మండలంలోని బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొమారి సుజాత గ్రూప్-1లో ప్రతిభ చూపి డీఎస్పీగా ఉద్యోగం సాధించడంపై హర్షిస్తూ బుధవారం గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగం చేస్తూనే పట్టుదలతో చదివి డీఎస్పీ ఉద్యోగం సాధించడం గ్రామానికే గర్వకారణమన్నారు. యువత ఈమెను స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యానికి అనుగుణంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, యూత్‌వెంకటేశ్, డీలర్ వెంకటయ్య, బాలీశ్వరయ్య, వాల్మీకి, జన్మనాయుడు, గోవర్ధన్, నర్సింహ్మా, హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.



సుజాతను సన్మానిస్తున్న గ్రామస్తులు



ఆత్మకూర్‌లోని వాసవీమాత ఆలయంలో సహస్ర కుంకుమార్చనలో దంపతులు



ఆత్మకూర్ మండలం ఆరేపల్లి గ్రామంలో ..



ఆత్మకూర్‌లోని స్వర్ణకారుల ఆధ్వర్యంలో

మహిషాసురమర్దినిగా జగన్మాత

సాక్షి, నెట్‌వర్క్: ఆత్మకూర్ మండలంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల్లో బుధవారం మహిషాసురమర్ధినిగా దర్శనమిచ్చారు. అలాగే వాసవిమాత ఆలయంలో బ్రాహ్మణ మహిళలకు చీరలు, సారెలు బహుకరించారు.

పాన్‌గల్ మండలంలో శాగాపూర్ గ్రామంలో అమ్మవారిని చండికాదేవిగా భక్తులు అలంకరించారు. హోమంలో మాజీసర్పంచ్ మౌనిక, తిరుపతి పాల్గొన్నారు.

అమరచింత మండలంలో కాళీకామాత ఆలయంలో హోమం నిర్వహించగా, విష్ణుశ్వర భవానీనగర్‌లో మహిషాసురమర్దినిగా అలంకరించారు.



ఆత్మకూర్‌లోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో భక్తులు..



అమరచింతలోని కాళికాలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం



పాన్‌గల్ మండలం శాగాపూర్‌లో చండీ హోమంలో భక్తులు



అమరచింతలోని భవానీనగర్‌లో మహిషాసురమర్దినిగా..



అమరచింతలో కృషా జలాలను తీసుకొస్తున్న భక్తులు



కొత్తకోట కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిషాసురమర్దినిగా..

రామ రామ రామ ఉయ్యాలో..



అమరచింతలో బతుకమ్మ వేడుకల్లో మహిళల కోలాహలం



ఆత్మకూర్‌లోని వాసవీమాత ఆలయంలో బతుకమ్మకు పూజలు నిర్వహిస్తున్న మహిళలు



ఖిల్లాఘనపురం : పర్వతాపురం లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఆత్మకూర్: ప్రకృతిని ప్రేమిస్తు పూలను పూజించే అరుదైన పండగ బతుకమ్మ తిరొక్క పూలతో బతుకమ్మనుపేర్చి ఆటపాటలతో బతుకమ్మను పూజిస్తు మహిళలు భక్తిపారవశ్యం చాటుకుంటున్నారు. బుధవారం రాత్రి బతుకమ్మలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్డెమ్మలు వేసి ఆడి పాడారు.అనంతరం గ్రామాల్లోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనంచేసి పూజలు చేశారు

ఖిల్లాఘనపురం: మండలంలోని పర్వతాపురం గ్రామంలో ఆంజనేయస్వామి దగ్గర పెద్దసంఖ్యలో మహిళలు చేరుకుని ప్రత్యేకంగా తయారు చేసిన బతుకమ్మలను తీసుకవచ్చి పాటలు పాడారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ

అమరచింత: పట్టణంలో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. స్థానిక దశమి కట్ట వద్ద రాంనగర్ కాలనీ వాసులతో పాటు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేర్వరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు, చిన్నారులు రంగురంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మలతో వచ్చి వాటిని పేర్చి బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.



ఆత్మకూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఆత్మకూర్‌లో బతుకమ్మను ఎత్తుకున్న మహిళలు, యువతులు